batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

5 అక్టోబర్ 2026
సోమవారం

# నేడు ఉపాధ్యాయ దినోత్సవం

## 110 మంది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు

### నేడు విద్యాశాఖ అధ్వర్యంలో అవార్డుల ప్రధానం

నిజామాబాద్ విద్యాశాఖ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహణకు ఎర్పాట్లు చెసింది. సాధరణంగా సెప్టెంబర్ 5న (దివగంత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాదాక్రిష్ణన్ జయంతి)న ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం సర్వ సాధరణంగా జరుగుతుంది. కాని ఈ సారి విద్యాశాఖ నెల రోజులు ఆలస్యంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహణకు సిద్ధం చేసింది. జిల్లాలో సర్కారు బడులలో బోదన చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక ఆలస్యం అవ్వడంతో పాటు, జిల్లా కలెక్టర్ సెలవులో ఉండటంతో విద్యాశాఖ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహణ సిరియస్ గా తీసుకో లేదనే వాదనలు ఉన్నాయి. కాని సోమవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహణకు అధికార యంత్రంగాం, విద్యాశాఖ సమాయాత్తమైంది..

– నిజామాబాద్, బతుకమ్మ

2 లో


**PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER, NIZAMABAD**
**Present: Sri. P. Ashok, M.Sc., M.Ed.,**

**Rc. No. 3130/B6/2026.** **Date: 04.10.2026.**

Sub:- School Education – District Level Best Teachers Awards 2026 – Function in connection with Birth Anniversary of Dr. Sarvepalli Radhakrishna – **Conduct of Award Ceremony** – Orders Issued - Reg.

Ref:- 1. G.O. Ms. No.29, School Education (General) Dept., Dt:14.08.2018.
2. G.O. Ms. No. 26, School Education (Genl-I)., Dt:21.08.2025.
3. DSE, TG, Hyderabad, Rc.No.226/UMC-STA/2026-1, Dt:28.07.2026.
4. This office Proc. Rc. No.3130/B6/2026, Dt:28.08.2026.
5. Note orders of the District Collector, Nizamabad. Dt:29.09.2026.

-::O::-

In accordance with the guidelines issued by the Government and the Director of School Education, Telangana, for recognition of meritorious teachers on the eve of Teachers' Day / Birth Anniversary of Dr. Sarvepalli Radhakrishna, it is hereby ordered that a District-Level Best Teachers Awards Function shall be conducted at IDOC meeting Hall on **05.10.2026 at 02:00 PM**.

The Mandal Education Officers / RCOs / Head Masters / Principals / SOs in the district are instructed to inform the concerned selected teachers as mentioned in the Annexure to attend said programme to receive the District Level Best Teachers Awards 2026.

The receipt of these proceedings should be acknowledged.

**Encl:** Annexure.

District Educational Officer,
Nizamabad.
05/10/26

To,
The Individual through HOD concerned.
Copy to the Head Masters / Principals / SOs concerned for necessary action.
Copy to the Mandal Educational Officers / RCOs in the district for information.
Copy submitted to the Director of School Education, TG, Hyderabad for favor of kind information.
Copy submitted to the Collector & District Magistrate, Nizamabad for favor of kind information.

### సెంచరీ దాటిన ఉత్తమ ఉపాధ్యాయులు?

నిజామాబాద్ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులు సెంచరీ దాటారు. 40 మంది ఎస్జీటీలు 40 మంది స్కూల్ అసిస్టెంట్లు 10 మంది పీజీ హెడ్ మాస్టర్లు మోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయులు మొత్తం 110 మంది జిల్లా ఉత్తమ ఉపాధ్యా యులు సన్మాన గ్రహీతలుగా ఎంపిక చేసింది విద్యాశాఖ. ప్రతి సారి ఉత్తమ ఉపాధ్యా యులను ఎంపికకు దరాఖాస్తులు స్వీకరించేవారు. కాని ఈ సారి కాంప్లెక్స్ హెచ్ ఎంలు, ఎంఇఓలు సీపారసు చేసిన వారిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. ప్రతి మండలం నుంచి ఓక ఎస్జీటి, ఒక స్కూల్ అసిస్టెంట్ ను ఎంపిక చేయాలని అదేశాలు ఉన్నాయి. క్యాడర్ స్ట్రేంత్ కోసం ఓక స్కూల్ అసిస్టెంట్ కు సమా నంగా ఇద్దరు ఎస్ జీటిలను ఎంపిక చేయాలని నిబం ధన ఉంది. జిల్లాలోని మూడు సబ్ డివిజన్ లలో ఒక్కోక్క ఉర్దు మీడియంకు సంబంధించిన స్కూల్ అసిస్టెంట్ లేదా సెకండరి గ్రేడ్ టీచర్ ను ఎంపిక చేయాలని మండల విద్యాశాఖాధి కారులకు అదేశాలు వచ్చాయి. కాని జిల్లాలో ఉన్న మండలాలకు గతంలో మాధిరిగా ఐతే 45 వరకు ఎంపిక చేసేవారు. ఎంఆర్ సిలు పెరుగకపోయిన కోత్త మండాలాల ప్రాతిపాధికన 70 వరకు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయాల్సిన చోట కేజిబివిలు, మోడల్ స్కూల్స్ పేరిట వంద దాటించారు.



2 లో

# పబ్లిక్ స్కూల్స్ కోసం..
# ప్రైవేట్ స్కూళ్లను మూసివేయాలా..?

## ప్రభుత్వ జీవో 93ను తక్షణం వెనక్కి తీసుకోవాలి

### ట్రస్మా సమావేశంలో తిర్మాణం

తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ కోసం.. ప్రైవేట్ స్కూళ్లను మూసివేయాలంటూ ఇచ్చిన జీవో 93 తక్షణ వెనక్కి తీసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యం డిమాండ్ చేసింది. నిజామాబాద్ ట్రస్మా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా.. ట్రస్మా రా ష్ట్ర గౌరవ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు ప్రభుత్వానికి పలు డిమాండ్లు పెట్టారు. రాజ్యంగ విరుద్ధంగా జారీ చేసిన జీవో 93ను వెనక్కి తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ స్కూళ్ల టీచర్లకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, హెల్త్ కార్డులు ఇవ్వాలని తిర్మాణం చేశారు. ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలపై వేధింపులు మానుకోవాలని కోరారు. ప్రైవేట్ స్కూల్ టీచర్లకు రక్షణ కల్పించాలని, అందుకు కావాల్సిన చట్టం చేయాలని కోరారు. ఈ డిమాండ్లతో ప్రభుత్వం పెద్దలను కలుస్తామన్నారు.సిబిఐ మాజీ జేడి లక్ష్మినారాయణ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానం ట్రస్మా నిజామాబాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి. నగర బైపాస్ రోడ్డులోని గల పైడి కన్వెన్షన్ హాల్లో అదివారం ట్రస్మా అధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవం-2025 కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.

– నిజామాబాద్ సిటి, బతుకమ్మ

## రెడ్ క్రాస్ ఎన్నికల్లో

# ఇందూర్ సేవా సమితి గెలుపు

- 15 స్థానాల్లో 11 మంది సభ్యుల గెలుపు
- పాత కమిటీ లో నలుగురు గెలుపు
- నేడు ఆఫీస్ బేరర్‌ల ఎన్నిక




I do hereby declare that the following candidate / candidates / have been duly elected as Member of the Committee of the Society.

| Sl No. | Admn.No. | Name of the Candidate | No. of valid Vote Secured | REMARKS (Elected by contest or Unanimous Election) |
|---|---|---|---|---|
| 1 | 2240 | E. Seena Naik | 794 | Contest |
| 2 | 7076 | B.Anjaneilu | 793 | Contest |
| 3 | 7196 | Deekonda Yadagiri | 785 | Contest |
| 4 | 7612 | Mallepula Jagan Mohan Goud | 783 | Contest |
| 5 | 7650 | Bagula Ranjit Singh | 759 | Contest |
| 6 | 7632 | Pothankar Laxminarayana | 755 | Contest |
| 7 | 7723 | Chowhan Balaji | 749 | Contest |
| 8 | 2403 | Karpe Ravinder | 749 | Contest |
| 9 | 1043 | A Ravinder | 746 | Contest |
| 10 | 7824 | Yendala Sudhakar | 743 | Contest |
| 11 | 2019 | Konda Satya Prasad | 742 | Contest |
| 12 | 2455 | Sudhakar | 734 | Contest |
| 13 | 115 | Jessu Anilkumar | 730 | Contest |
| 14 | 7870 | Kempula Nagaraju | 728 | Contest |
| 15 | 7689 | Padma Subhash | 728 | Contest |

Signature of the Election Officer

2 లో

నిజామాబాద్ రెడ్ క్రాస్ సోసైటీ మేనేజ్ మెంట్ సోసైటీ ఎన్నికల్లో ఓటర్లు సంచలన తీర్పు ఇచ్చారు. సోసైటీ ఎన్నకల్లో 15 స్థానాల కోసం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు ఓటింగ్ జరిగింది. 15 స్థానాల కోసం పోలింగ్ జరుగగా 29 మంది పోటీ పడ్డారు. అందులో 9,826 మంది సభ్యులకు గాను 1522 మంది మాత్రమే ఓటు హక్కు ను ఇందూర్ సేవా సమితి రెడ్ క్రాస్ సోసైటీ మేనేజ్మెంట్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో గెలిచింది. గత కమిటీ పై ఓటర్ లలో ఉన్న అసంతృప్తి ఓటింగ్ నుంచి, కౌంటింగ్ లో కనపడింది. గత కమిటీ పై వచ్చిన ఆరోపణలు, సభ్యత్వ నమోదు ఆరోపణలు పెద్ద దెబ్బ అని చెప్పాలి.

– నిజామాబాద్, బతుకమ్మ

## కేసీఆర్ సార్...

# నువ్వు మళ్లీ రావాలి

### కేసీఆర్ చిత్రపటానికి
### ముఖరా (కే) గ్రామ రైతులు పుష్పాభిషేకం



2 లో

కేసీఆర్ సార్... నువ్వు మళ్లీ రావాలి, నువ్వు వస్తేనే మాకు వ్యవసాయానికి త్రీఫేజ్ 24 గంటల కరెంట్ వస్తది అంటూ ఆదిలాబాద్ జిల్లా ముఖరా (కే) గ్రామ రైతులు కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి పుష్పాభిషేకం చేశారు. కేసీఆర్ సార్ నువ్వు లేక మాకు ఏడు గంటల కరెంటే దిక్కయింది. ఆ ఏడు గంటల కరెంట్ కూడా ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. లో-వోల్టేజ్ కారణంగా మోటార్లు కాలిపోతున్నాయి. నువ్వు వస్తేనే త్రీఫేజ్ 24 గంటల కరెంట్ వస్తది?అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అందేదని, పుష్కలంగా నీళ్లు వచ్చేవని రేవంత్ సర్కార్ వచ్చాక వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అందడం లేదని అన్నారు. ప్రస్తుతం వచ్చే కరెంట్ కూడా ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని, లో-వోల్టేజ్ కారణంగా మోటార్లు కాలిపోతున్నాయని తెలిపారు.

– ఆదిలాబాద్, బతుకమ్మ

# చిల్లర్గిలో చిరుత కలకలం

పిట్లం మండలంలోని చిల్లర్గి గ్రామ శివారులో శనివారం రాత్రి రైతు పాశం సుధాకర్ కు చెందిన దూడపై చిరుత దాడి చేసి చంపినట్లు స్థానికులు తెలిపారు. సమీప అటవీ ప్రాంతం నుంచి వచ్చిన చిరుత దూడపై దాడి చేసినట్లు సమాచారం. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం బీట్ అధికారి పశువుల యజమాని కుటుంబ సభ్యులను విచారించి వివరాలు నమోదు చేశారు.

– పిట్లం, బతుకమ్మ

2 లో


పశువులపై దాడి

# పబ్లిక్ స్కూల్స్ కోసం.. ప్రైవేట్ స్కూళ్లను మూసివేయాలా..?





ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ అడిషనల్ డీజీపీ, మాజీ జాయింట్ డైరెక్టర్ (సి.బి.ఐ) వి.వి. లక్ష్మీనారాయణ,ఉపాధ్యక్షులు (అడ్వకేసీ) ఎన్ ఐ ఎస్ ఏ ళినేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అలయన్స్రిడాక్టర్ జె.ఎస్. పరంజ్యోఫి, ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వై. శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు ఎస్ యాదగిరి, నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవం-2025 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ అడిషనల్ డీజీపీ, ఎక్స్ జాయింట్ డైరెక్టర్ సి.బి.ఐ వి.వి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ఉత్తమ విలువలతో కుడిన విద్యా బోధన ఫలితాలను ఇస్తుందని అన్నారు. విద్యార్థులకు చదువు తో సాంకేతిక అంశాలను కుడా జోడించి విద్య బోదన జరుగాలని అన్నారు. నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అలయన్స్ ఉపాధ్యక్షులు డాక్టర్ జె.ఎస్. పరంజ్యోఫి... ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల పనితీరును ప్రశంసిస్తూనే ఉపాధ్యాయులు ఎలా విధులు నిర్వహిస్తున్నారు ఎలా చేయాలి, ఇలా ముందుకు వెళ్లాలి అందులో మెలకువలను వారికి క్లుప్తంగా వివరించారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవం-2025 అవార్డులను శాలువాతో సత్కరించి ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. మొత్తంగా 156 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి జయసింహ గౌడ్, రాష్ట్ర అడ్వైజర్ మోహన్, స్టేట్ జాయింట్ సెక్రెటరీ రమేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామారావు, నిజామాబాద్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు నిత్యానందం, ప్రధాన కార్యదర్శి అరుణ్, జిల్లా కోశాధికారి మధు, పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ఉపాధ్యాయ దినోత్సవం

### రెండోసారి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డా?

ఈసారి బెస్ట్ టీచర్ అవార్డు ఎంపికకు మండల డివిజన్ ,జిల్లాస్థాయి కమిటీలు పరిశీలించి అర్హులైన ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయాల్సింది పోయి కొంతమంది ఎంఈఓ వారికి నచ్చిన మెప్పించిన వారికి ఎంపిక చేసి జిల్లా విద్యాశాఖ కు పంపడం జరిగింది అనే విమర్శలు ఉన్నాయి. దాంట్లో చాలామంది మండల స్థాయిలో ఎంపికైన వారు. గతంలో జిల్లా స్థాయిలో ఎంపికైన వారు మళ్లీ తెరపైకి వచ్చింది. సిరికొండ మండలంలో మండల స్థాయిలో అవార్డు తీసుకొని మళ్లీ రెండోసారి జిల్లా స్థాయిలో ఎంఈఓ పంపించడం ఏంటి అని చర్చ జరుగుతుంది. ఉపాధ్యాయ సంఘం లీడర్లుగా స్కూల్ ముఖం చూడని వారు ఉత్తమ జిల్లా ఉపాధ్యాయ అవార్డుల లీస్ట్ లో పెరు ఎలా అని ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు. రిటైర్మెంట్కు దగ్గర ఉన్నటువంటి వారు సర్వీసులో అనేక సేవలందించిన వారు ఉన్నప్పటికీ ఒక్కరిని కుడా ఎంపిక చేయలేదు అని తెలిసింది. ఒ ఉపాధ్యాయ సంఘం నాయకులు తమ యూనియన్ లో ఉన్నవారికి ఎక్కువమందికి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు లీస్ట్ లో పెట్టించారు అనే ఆరోపణలు ఉన్నాయి.

# నేరెళ్ల బాధితులను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దగా చేస్తున్నాయి

**ఆనాటి ప్రభుత్వంలోని కొందరు సాగించిన దాష్టీకాల ఆధారాలు మాయం చేశారు**

**నేరెళ్ల బాధితులను మోసం చేసిన రేవంత్ రెడ్డికి గుణపాఠం తప్పదు**

**తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**





హైదరాబాద్, బతుకమ్మ : నేరెళ్ల బాధితులను కాంగ్రెస్, బీఆర్ఎస్ దగా చేస్తున్నాయని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక మాఫియాను అడ్డుకొని ప్రశ్నించినందుకు నేరెళ్ల బాధితులపై జరిపిన దాష్టీకాల ఆధారాలను మాయం చేశారని ధ్వజమెత్తారు. ఆ ఆధారాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మాయం చేశారా? లేక కాంగ్రెస్ వచ్చాక మాయం అయ్యాయా చెప్పాలని నిలదీశారు. ఈమేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నేరెళ్ల బాధితుల దు:ఖాన్ని వాడుకొని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇప్పుడు వారిని మోసం చేస్తున్నాడని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లైనా ఆనాటి రిపోర్టులను ఇప్పటి వరకు వెలుగులోకి రాలేదని.. ఇప్పుడు అసలు వారు బాధితులని చెప్పటానికి ఆధారాలే లేవంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలనీ అన్నారు. నేరెళ్ల బాధితుల విషయంలో ఆయన వ్యవహరిస్తున్న తీరుకు తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు. సీఎం సిరిసిల్ల పర్యటనలో నేరెళ్ల బాధితులకు న్యాయం చేస్తారని భావిస్తే.. బాధితులకు రూ.5 లక్షలు, రూ.10 లక్షల చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. బాధిత కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం, మూడు ఎకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చినప్పుడే వారికి న్యాయం జరగుతుందని..ముఖ్యమంత్రి ఊకదంపుడు ఉపన్యాసాలిస్తే జరగదని అన్నారు.

### ఆధారాలు ఏమైనట్లు?

నేరెళ్ల ఘటనకు సంబంధించిన కీలకమైన ఆధారాలున్న రిపోర్టులు మాయమైనట్లు బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని కవిత చెప్పారు. అసలు ఆ రిపోర్టులు ఏమయ్యాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పటి జైలర్ రాసిన నివేదికలు, డీఐజీ రవివర్మ బాధితులతో మాట్లాడిన అంశాలతో సిద్ధం చేసిన రిపోర్టులు ఎటు పోయాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీల్లో నేరెళ్ల బాధితులకు న్యాయం చేస్తామన్న హామీ ఒకటని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లైనా ఆ ఫైళ్లను కూడా చూడలేదని.. ముఖ్యమంత్రి సిరిసిల్లకు సభకు ముందు హడావుడిగా కేసు ఫైళ్లను చూసి న్యాయం చేయలేమని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఘటనకు సంబంధించిన ఆధారాలు ఎవరి హయాంలో మాయమయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే ఆధారాలు మాయం చేశారా లేక కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాయమయ్యా చెప్పాలన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే ఆధారాలు ధ్వంసమై ఉంటే బాధ్యులైన అధికారులు, నాయకులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ ఇలాగే ఆధారాలు మాయం చేశారని చెప్తున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లు కలిసి నేరెళ్ల బాధితులను దగా చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాటి ఆధారాలను మాయం చేసి బాధితులకు అన్యాయం చేసేలా కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయన్నారు.

### ఎస్సీ కమిషన్ నివేదిక ఏమైంది?

నేరెళ్ల ఘటనకు సంబంధించి నేషనల్ ఎస్సీ కమిషన్ ప్రజాకోర్టు, పబ్లిక్ హియరింగ్ నిర్వహించినా ఇప్పటికీ నివేదిక ఇవ్వలేదన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచి ఆ రిపోర్ట్ ఇవ్వాలని ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. తాము ఎన్నిసార్లు ఎస్సీ కమిషన్ అపాయింట్ మెంట్ అడిగిన సరే ఇవ్వడం లేదని.. దీని వెనుక ఏ శక్తి ఉందో అర్థం కావడం లేదన్నారు. బాధితులకు న్యాయం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామన్నారు. 2017 జులైలో నేరెళ్లలో జరిగిన దాష్టీకం సిగ్గుతో తలదించుకునే ఘటన అని.. ఆ ఘటనను తెలంగాణ సమాజం ఎన్నటికీ మరిచిపోదని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు దళితులను టార్గెట్ చేసి కేసులు హింసిస్తే వారికి ఇప్పటికీ న్యాయం జరగకపోవడం దుర్మార్గమన్నారు.

### బాధితులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలి

నేరెళ్ల సంఘటనలో బాధితులపైనే అక్రమ కేసులు పెట్టి వారిని ఇబ్బందులు పెడుతున్నారని కవిత మండిపడ్డారు. నిందితులను కాపాడే విధంగా ఆధారాలు మాయం చేసి.. బాధితులను మాత్రం ఇబ్బంది పెట్టడం అన్యాయమన్నారు. వారిపై పెట్టిన కేసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా కోర్టుల చుట్టూ తిరిగే ఓపిక వారికి లేదన్నారు. ప్రభుత్వం ఇకనైనా నిందితులను కాపాడే చర్యలు మానుకొని బాధితులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు.

# రెడ్ క్రాస్ ఎన్నికల్లో ఇందూర్ సేవా సమితి గెలుపు





అడిట్ నిర్వహించకపోవడం, సొసైటీ ఉద్యోగుల కోటరీ తో అక్రమాలు జరుపడం ప్రధాన కారణం అని చెప్పాలి. పాలక వర్గం పై కుల పెత్తనం కూడా మరో కారణం అని తెలిసింది. కేవలం బీసీ కార్డు తో సేవా ముసుగులో రాజకీయాలు చేసారు అని వాదనలు లేకపోలేదు. కేవలం ముగ్గురు నలుగురు ముదుర్లు తమ కు అడ్డా కోసమే రెడ్ క్రాస్ ను వాడు కున్నారు అనే ఆరోపణలు లేకపోలేదు. పేరు కులం కార్డు వాడిన నాయకులకు గతంలో కలెక్టర్ అపాయింట్ మెంట్ ఇవ్వలేదనే చర్చ జరిగింది. వినియోగించుకున్నారు. మధ్యాహ్నం నుంచి ఓట్ల కౌంటింగ్ జరిగింది. అందులో ఇందూర్ సేవా సమితి ప్యానల్ నుంచి పోటీ చేసిన 15 మందిలో 11 మంది మెజారిటీ ఓట్లు సాధించారు. మొన్నటి వరకు ఉన్న పాత కమిటీ లోని బుస్సా ఆంజనేయులు ప్యానల్ లో14 మంది పోటీ చేయగా నలుగురు మాత్రమే మెజారిటీ ఓట్లు సాధించారు. నిజామాబాద్ రెడ్ క్రాస్ ఎన్నికల్లో జెన్ జీ కీలక పాత్ర పోషించింది. ముదుర్లను, థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ అన్న వారిని ఇంటికి సాగనంపింది. తమకి ఎదురు లేదనే బీరలు పలికిన లీడర్ లను ఎన్నికల ఫలితాలు తారుమారు చేసాయి. పాత కమిటీ స్థానం లో కొత్త కమిటీ కోసం పక్షం రోజుల క్రితం ఏర్పడిన కొత్త ప్యానల్ పాత కమిటీ ని ఎలాంటి అంచనాలు లేకుండా బరి లో నిలిచి మట్టి కరిపించింది. ప్రధానంగా సోషల్ మీడియా, డిజిటల్ మీడియా పాత కమిటీ ఓటమిని శాసించాయి. మునుపెన్నాడు లేని విధంగా కొత్త ప్యానల్ సంచలనంగా ఎన్నికల పోటీ లో నిలువడం పాత కమిటీ కి నచ్చలేదు. దానికి కులం కార్డు, బీసీ కార్డు, రాజకీయ రంగు పులిమినా ఓటర్లు మాత్రం పాత కమిటీ ని ఓడించారు. గెలిచినా వారు కేవలం కులం కార్డు, ఇతర కారణాలతో గట్టెక్కారని చెప్పాలి. గత మూడు దశబ్దలుగా కేవలం ఏకగ్రీవలకు అలవాటు పడిన పాత కమిటీ లకు ప్రత్యక్ష ఎన్నికలు చుక్కలు చూపించాయి. ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాలు కొందరికి భవిష్యత్తు లేకుండా చేసాయి. సోమవారం నిజామాబాద్ రెడ్ క్రాస్ సోసైటీ మేనేజ్ మెంట్ కమిటీ ఎన్నికలు మెజారిటీ ఓట్లు సాధించిన వారు ఎన్నుకొనున్నారు.

# కేసీఆర్ సార్... నువ్వు మళ్లీ రావాలి

కరెంట్ లేక పంటలు ఎండిపోతున్నాయని, కేసీఆర్ ఉన్నప్పుడు కరెంట్ ఎప్పుడు పోతుందా అని చూసే రైతులు ... ఇప్పుడు కరెంట్ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. కేసీఆర్ ఉంటే రైతులకు భరోసా ఉండేదని, 24 గింటల కరెంట్ ఉండేదని, పొలాలకు నీళ్లు అందేవని పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. వ్యవసాయ రంగానికి వెంటనే 24 గంటల త్రీఫేజ్ కరెంట్ అందించాలని రైతులు డిమాండ్ చేశారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని, మళ్లీ కేసీఆర్ వస్తేనే తమ బతుకులు మారుతాయని అన్నారు. కేసీఆర్ వస్తేనే రైతులకు 24 గంటల కరెంట్, పొలాలకు నీళ్లు వస్తాయని, కేసీఆర్ ఉంటేనే రైతులు రాజుగా బతుకుతారని పేర్కొన్నారు. మళ్లీ నువ్వే రావాలి కేసీఆర్ సార్?అంటూ కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి పుష్పాభిషేకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాద్దె మీనాక్షి, మాజీ ఎంపీటీసీ గాద్దే సుభాష్, దత్త, ప్రహ్లాద, నాగనాథ్, తులసీరాం, రాంకిషన్, మారుతి రైతులు పాల్గొన్నారు.

# చిల్లర్గిలో చిరుత కలకలం

వెటర్నరీ అసిస్టెంట్ ఆధ్వర్యంలో దూడ మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం ద్వారా మృతికి గల కారణాలను నిర్ధారించారు. చిల్లర్గి శివారులో చిరుత సంచారంతో గ్రామస్తు0ల్లో ఆందోళన నెలకొంది. చిరుతను గుర్తించి పట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని, పశువుల రక్షణకు తగిన భద్రత కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మరిపెడ వాసి మృతి

వెబ్ డెస్క్, బతుకమ్మ : అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లా వాసి మృతి చెందారు. మరిపెడ మండల కేంద్రానికి చెందిన వివాహిత దారం సుప్రియ(31) అమెరికాలోని మిస్సోరిలో ఉద్యోగరీత్యా నివాసం ఉంటున్నారు. భారత కాలమానం ప్రకారం.. ఆదివారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఆమె ప్రయాణిస్తున్న కారును వెనుక నుంచి ట్రక్ ఢీకొంది. ఈ ప్రమాదంలో సుప్రియ అక్కడికక్కడే మృతి చెందగా.. భారత్‌కు చెందిన మరో యువతికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. మృతురాలి భర్త కొదుమూరి రంజిత్, అత్తమామలు కొదుమూరి వెంకటేశ్వర్లు, రాధిక మహబూబాబాద్ పట్టణంలోని వీరభద్ర అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు.



# రైతు సమస్యల పరిష్కారం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలం





## హామీల అమలులో జాప్యాన్ని నిరసిస్తూ కిసాన్ మోర్చా సైకిల్ యాత్ర

### బీజేపీ కిసాన్ మోర్చా డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ పాటుకూరి తిరుపతి రెడ్డి

భీమ్ గల్, బతుకమ్మ :రాష్ట్ర రైతు సమస్యల పరిష్కారంతో పాటు ఎన్నికల సమయంలో రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ప్రెసిడెంట్ పట్కూరి తిరుపతి రెడ్డివిమర్శించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులను మోసం చేస్తోందని ఆరోపిస్తూ, బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన బోధన్--జగిత్యాల సైకిల్ యాత్ర ఆదివారం భీమ్ గల్ మండలానికి చేరుకుంది. స్థానిక మండల కిసాన్ మోర్చా, మండల బీజేపీ ఆధ్వర్యంలో సైకిల్ యాత్రకు అందులో పాల్గొన్న కిసాన్ మోర్చా నాయకులకు, కార్యకర్తలకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటల మద్దతు ధర తదితర అంశాల్లో ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు రావాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే బోధన్ నుండి జగిత్యాల వరకు సైకిల్ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. భీమ్ గల్ మండల బీజేపీ అధ్యక్షులు అరే రవీందర్ మాట్లాడుతూ తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని, రైతులకు న్యాయం జరిగే వరకు కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఉద్యమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ యోగేశ్వర నర్సయ్య,మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు తోట గంగాధర్,పట్టణ అధ్యక్షులు నీలం గంగాధర్,కప్పల్ సర్పంచ్ నర్సింగ్ రావు,యువ మోర్చా అధ్యక్షులు ప్రేమ్ చంద్,పురాణిపేటు ఉప సర్పంచ్ హరికృష్ణ,బీజేపీ నాయకులు పార్థ సారథి,జక్కుల కార్తీక్,కార్యకర్తలు, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సంతోషిమాత ఆలయం పై దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి



రుద్రూర్, బతుకమ్మ : సంతోషిమాత ఆలయం పై దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని హిందూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్ లో గల శ్రీ సంతోషిమాత ఆలయం పై నిందితుడు మహమ్మద్ అన్సారీ చేసిన దాడిని ఖండిస్తూ ఆదివారం రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ చౌక్ వద్ద హిందూ సంఘాల నాయకులు మహమ్మద్ అన్సారీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందూ దేవాలయాల పై దాడులు పెరిగిపోతున్నాయని అన్నారు. హిందువుల పై జరుగుతున్న దాడులను ఖండించాలన్నారు. హిందూ ఆలయాల పై దాడి అమానుషమని వివరించారు. హిందువులు ఇలా మౌనం పాటించడం వలన ఏమి చేయాలేని పరిస్థితి నెలకొందన్నారు. సంతోషిమాత ఆలయం పై దాడి చేసిన మొహమ్మద్ అన్సారి అనే నిందితునికి మతిస్థిమితం లేదని సర్టిఫికేట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. హిందువులు ఎక్కడ సురక్షితంగా ఉంటారో.. ప్రపంచం అక్కడ శాంతియుతంగా ఉంటుందని పేర్కొన్నారు. మరోసారి హిందూ దేవాలయాల పై దాడికి పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకులు పార్వతి మురళి, హిందూ సంఘాల నాయకులు అడప నవీన్, తాటిపాముల హరీష్, గణేష్, పత్తి నవీన్, వడ్ల రాజు, తోట్ల ప్రవీణ్, నరేందర్,ఎముల గజేందర్,మొద్దుల నర్సయ్య, తమ్మలి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా వెలమ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్అర్బన్, బతుకమ్మ:నిజామాబాద్ జిల్లా వెలమ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా,?నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అన్ని పదవులకు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల ప్రధాన అధికారి దాదాన్న గారి మధు సూదన్ రావు ప్రకటించారు. ఎన్నికల నియమావళి ప్రకారం..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పి మాజీ చైర్మెన్ దాదన్నగారి విట్టల్ రావు బీరెల్లి రమణా రావు ?అవంతి రావు? ఉమాపతి రావు ??శ్రీనివాసరావు ??భీమ్‌రావుల సమక్షంలో ఎకగ్రీవంగా ఎన్నికైన ప్రతినిధులకు నియమాక పత్రాలను అందచేశారు. నిజామాబాద్ జిల్లా వెల్మా అసోసియేషన్ అధ్యక్షులు గా బల్గూరి రాజేశ్వర్ రావు (న్యాల్కల్ ) , ప్రధాన కార్యదర్శిగా బీరెల్లి విజయరావు (మెట్ పల్లి), ఉపాధ్యక్షులు గా పడకంటి పోతన్ రావు (బాద్గుణ ), వొక్కెర్ల నర్సింగ్ రావు (నారాయణపూర్ ), కిష్టగారి సమత మంజిత్ రావు (మాదాపూర్ ), కోశాధికారి గా మార్నేని పాపేశ్వర్ రావు (నిజాంపూర్ ) సంయుక్త కార్యదర్శులు గా భూపాల్ శ్రీనివాసరావు (నిజామాబాద్), గంటన్నగారి బాలకిషన్ రావు (మాధాపూర్ ), న్యాల్కల్ లత రాజేశ్వర్ రావు (వల్లభాపూర్ ) కార్యవర్గ సభ్యులు(?డైరెక్టర్లు గా) కోస్లి కిషన్ రావు (నందిగాం), మిరియాల రవికుమార్ రావు (మద్దేపల్లి ), న్యాలకంటి శ్రీనివాసరావు (పోతంగల్) , బీర్కూర్ ఉమాదేవి (తుంగిని ), పాపయ్యోల్ల లింగారావు (నిజాంపూర్), వొక్కెర్ల ప్రవీణ్ రావు (నారాయణపూర్), బట్టు హరీశ్ రావు (జన్నపల్లి), రాజేశ్వర్ రావు (మాధాపూర్), మాక్లూర్ రామారావు (మాధాపూర్), బొంతల వనిత (మాధాపూర్), సిర్నాపల్లి స్వరూప రాణి , శ్రీధర్ రావు (?మాక్లూర్), వై. వెంకట సంజీవరావు (ముల్లంగి ),కే. వెంకటేశ్వర్ రావు (బొంకన్‌పల్లి), ఎస్. కరుణాకర్ రావు (మెట్పల్లి ), మాక్లూర్ రమణారావు (చిమరాజ్‌పల్లి), సతీష్ రావు (న్యాల్కల్), కంటెగారి అశ్విని , కిరణ్ రావు (న్యాల్కల్), తన్నీరు కృష్ణారావు ( నిజామాబాద్), నర్సూరి శిరీషా , భీమ్ రావు (?బాసర్ ), కే. పవన్ కుమార్ (బాన్సువాడ) లను ఎన్నుకున్నారు.

# శ్రీకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోశాలకు పండ్లు, దాణా అందజేత



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : శ్రీకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోశాలలో ఆవులకు పండ్లు, దాణా పంపిణీ చేశారు. ఆదివారం దాస్ నగర్ లోనీ లక్ష్మీ నరసింహస్వామి గోశాలలో 30 తట్టలు, 30 డజన్ల అరటి పండ్లు, 50 కిలోల దాణా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో భాగంగా గోశాలలో ఆవులకు పండ్లు, దాణా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రంలో ఫౌండేషన్ సభ్యులు ప్రసాద్, నరోత్తం రెడ్డి, రామ్మోహన్, మధు, పవన్, రాజు, చిట్టిమిల్ల రాజేశ్వర్, రంజిత్ ఫ్యామిలీ, శ్రీకర్,విజయ్ వర్ధన్ తదతరులు పాల్గొన్నారు.

# మోకాలి శస్త్రచికిత్సకు ఎల్ఓసీ మంజూరు

## భాదిత కుటుంబ సభ్యునికి ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే



వేల్పూర్, బతుకమ్మ :మండల కేంద్రానికి చెందిన జమ్మలగిరి వనీతకు మోకాలి శస్త్రచికిత్స కోసం రూ. 1,10,000 ఎల్ ఓ సీని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మంజూరు చేయించారు.మండల కేంద్రానికి చెందిన జమ్మలగిరి వనీత మోకాలి నొప్పితో హైదరాబా ద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరగా, వైద్యులు ఆపరేషన్ చేయాలని తెలిపారు.ఆపరేషన్ కు లక్ష పదివేలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. ఖర్చు భరించలేని పరిస్థితిలో ఉన్న వారి ఆర్థిక స్థితిని గురించి స్థానిక బీయర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేకు వివరించారు. విషయాన్నీ తెలుసుకొన్న ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి స్పందించి భాధితురాలు వనీత ఆపరేషన్ కోసం అవసరమయిన రూ. 1,10,000 విలువైన ఎల్ ఓ సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్ ) ను మంజూరు చేయించారు.ఈ మేరకు హైదరాబా ద్‌లోని ఎమ్మెల్యే తన నివాసంలో వనీత కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సీ కాపీని ప్రశాంత్ అందజేశారు.ఈ సందర్భంగా వనీత కుటుంబ సభ్యులు తమకు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

భీమ్ గల్, బతుకమ్మ :పట్టణ కేంద్రంలోని 10వ వార్డుకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో సంటివిగ్నేష్, గడ్డం సిద్దు, దుమాల రాకేష్, బోదపల్లి జయరాజ్, చెప్పల పోషణ, చింతలూరు సంతోష్, దుమాల శ్రీకాంత్, చింతలూరి సుబ్బు, చింతలూరి మిదిలేష్, చింతలూరు అర్షిత్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ వారికి పార్టీ కండువను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రామన్నపేటలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి



వేల్పూర్, బతుకమ్మ :మండలంలోని రామన్నపేట్ లో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. గ్రామ శాఖ పార్టీ ప్రెసిడెంట్ ఎలుక శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో 14 మంది లబ్దిదారులకు గాను మొత్తం రూ. 3లక్షల 34వేల విలువైన ఆర్థిక సహాయపు చెక్కులను భాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇందులో భాగంగా గుమ్ముల శ్రీనివాస్ కు రూ. 15000, పడకంటి సురేష్ కు రూ. 12000, పోతుల సాయిలుకు రూ. 18500, రాజరాపు చిన్న గంగాధర్ కు రూ. 60,000, బరుకుంటా సౌమ్యకు రూ. 32,500, నందిపేట్ ప్రశాంత్ కు రూ. 30,000, ఇసుక లలితకు రూ. 32,500, మద్నూరి రాజు కు రూ.24,000, సోం రాజన్న గంగారాం కు రూ. 12,000,పండారికర్ మానిక్ రావు కు రూ. 32,000,నిమ్మల మీనకు రూ, 11,000, పిండి మాధవికి 24,000, ఇర్ల గంగాధర్ కు రూ. 10,000, మేడపు నర్సుబాయి కి రూ. 20,000 చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు పార్టీ కానస్టెన్సీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు, సీ. ఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నోళ్ల మోహన్ రెడ్డి, శోభన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కర్రోళ్ల నితీష్ యాదవ్, నాయకులు భూమేశ్వర్ రెడ్డి, తెడ్డు భూమేశ్వర్, గుమ్ముల మహేష్, జంగిటి సాయన్న, సుమన్,ఎలుక హరీష్ గౌడ్, కార్తిక్, బాబురావు తెడ్డు అంజయ్య లు పాల్గొన్నారు.

## రైతన్నల హర్షం చందూర్ ఎత్తిపోతల పథకంతో సాగునీరు



చందూర్, బతుకమ్మ : చందూర్ మండలంలోని కారేగాం తండా పరిధిలో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చేపట్టిన చందూర్ ఎత్తిపోతల పథకం ద్వారా మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు అందుబాటులోకి రావడంతో రైతన్నల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. చందూర్ ఎత్తిపోతల పథకం ద్వారా మండల పరిధిలో దాదాపు 3120 ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని చేపట్టారు. ముఖ్యంగా వర్షాధారంగా వ్యవసాయం చేస్తున్న మెట్ట ప్రాంత రైతులకు ఈ పథకం ఎంతో ప్రయోజనకరంగా మారనుంది.పథకంలో భాగంగా కారేగాం తండా పరిధిలోని 1200 ఎకరాల లక్ష్య విస్తీర్ణంలో ప్రస్తుతం సుమారు 300 ఎకరాల మెట్ట భూములకు సాగునీరు అందుతోంది. దీంతో ఎండిపోతున్న పంటలకు నీరు అందడంతో రైతులకు ఎంతో ఊరట లభించింది. ఎన్నో సంవత్సరాలుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతులకు తమ పంటలను కాపాడుకునే అవకాశం ఏర్పడింది. మెట్ట ప్రాంతాలకు ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తూ తమ సాగు అవసరాలను గుర్తించి చర్యలు తీసుకున్న స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డికి రైతన్నల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కారేగాం తండా సర్పంచ్ డా. రమావత్ లాల్ సింగ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న మా మెట్ట భూములకు ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందడం ఎంతో సంతోషంగా ఉంది. మా పంటలకు నీరు అందించి రైతుల సాగుకు భరోసా కల్పించిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి రైతన్నల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. చందూర్ ఎత్తిపోతల పథకం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే మరింత విస్తీర్ణంలో సాగు పెరిగి,మెట్ట ప్రాంత రైతుల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీరు అందడంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయని, వ్యవసాయ రంగ అభివృద్ధికి ఈ పథకం ఎంతో దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ బూత్ అధ్యక్షులు వసంత్ రావు, మెట్ట ప్రాంత రైతులు సర్దార్,రమేష్ ప్రతాప్, నారాయణ, రాములు, సంతోష్, విట్టల్ పాల్గొన్నారు.

## సంస్కార భారతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : సంస్కార భారతి ఇందూరు మహానగర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు పోస్టర్లను ఆవిష్కరించారు. ఇందూరు జిల్లాలో ఈ నెల 10 నుంచి 18వ తేదివరకు కలిసిమెలిసి ఆడుదాం మన సంస్కృతి చాటుదాం అని నినాదంతో ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రాంత మంచ్ కళ సంయోజక్ బెజుగం శ్రీనివాస్ వచ్చి బతుకమ్మ సంబరాల పోస్టర్ ను సత్యనారాయణ స్వామి ఆలయం బోర్గం లో ఆవిష్కరించారు. ఇందూరు జిల్లాలో వివిధ ప్రాంతాలలో బతుకమ్మ సంబరాలు వీధివీధిన పల్లెటూర్లలో కూడా మహిళలకు ఉత్తమ బతుకమ్మ బహుమతి, ఉత్తమ బతుకమ్మ పాట బహుమతి ఆటలు పాటలు చిరస్థాయిగా తరతరాలకు నిలిచి ఉండేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజకుమార్ సుబేదార్, ప్రధాన కార్యదర్శి సముద్రాల మాధురి, మాతృ శక్తి కన్వీనర్ వరలక్ష్మి, నాగుర్తి శంకర్, కెవి.రమణాచారి, బెజగం శ్రీకాంత్, ప్రచార ప్రముఖ్ సాయ రెడ్డి, అవన్ కుమార్, రామ శేషు, నాగనాథ్ గుప్త, శ్రీలత, తులసి, రజిత, శశిరేఖ పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యను బలహీనపరిచే నిర్ణయాలను ఉప సంహరించి,జీవో25 ను తక్షణమే రద్దు చేయాలి

### ఏర్గట్ల మండల పిఆర్టియు అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్ డిమాండ్

ఏర్గట్ల,బతుకమ్మ:ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ పేరుతో తీసుకొచ్చిన జీవో 25 నంబర్ ను తక్షణమే రద్దు చేయాలని ఏర్గట్ల మండల పిఆర్టియు అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్,డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్యను మాత్రమే ప్రాతిపదికగా తీసుకుని ఉపాధ్యాయ పోస్టులను తగ్గించడం వల్ల ప్రభుత్వ విద్యా వ్యవస్థ తీవ్రంగా నష్టపోతుందని ఆయన అన్నారు. 20,మంది30,మంది 40, మంది విద్యార్థులున్న ఎన్నో హైస్కూల్‌కు సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు ఇతర పోస్టులు ఉండే అవకాశం ఉన్నప్పుడు,60 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులతో ఎలా నాణ్యమైన విద్య అందించగలరని ప్రశ్నించారు. ప్రతీ హైస్కూల్ లకుఆ పరిసరంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులే ఫీడింగ్ స్ట్రెంగ్త్ అయినప్పటికీ ఆ ప్రాథమిక పాఠశాల విద్యకు పునాదులు గట్టిగా చేయడం పోయి ఉన్న అధికారంతో తగ్గించడాన్ని బేషరతుగా ఖండిస్తున్నట్లు, ఇంకా దీనికి తోడు ఎఫ్ ఎల్ ఎన్ పేరిట ప్యానల్ ఇన్స్పెక్షన్స్ అంటూ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నాయి. ఒకవైపు విద్యార్థుల సంఖ్య పెరుగుతుంటే మరోవైపు ఉపాధ్యాయ పోస్టులను తగ్గించడం ఏ రకమైన విద్యా సంస్కరణ అన్నట్టు,పిల్లల సంఖ్య లెక్కపెట్టి టీచర్లను తగ్గిస్తేనాణ్యమైన విద్య ఎలా వస్తుంది. అని ప్రశ్నించారు.ఇది హేతుబద్ధీకరణ కాదు. ప్రభుత్వ పాఠశాలలపై కోత విధించే విధానం అని, ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా పోస్టులను పెంచాలని, ఉపాధ్యాయులపై బోధనేతర పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన సమయంలో ఉపాధ్యాయ పోస్టులను కుదించడం కొమ్మను నరికి చెట్టుకు నీళ్లు పోసినట్టే అవుతుందని అన్నారు.అందువల్ల ప్రభుత్వం తక్షణమే జీవో 25 నంబర్ ను రద్దు చేసి, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయమైన ఉపాధ్యాయ



నియామక విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వ విద్యను కాపాడేందుకు పీఆర్టీయూ నిరంతరం పోరాడుతుందని ఏర్గట్ల మండల పిఆర్టియు అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా తడపాకల్ వాసి ఎంపిక

ఏర్గట్ల,బతుకమ్మ: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు,వారి భవిష్యత్తు కోసం,విద్య వృత్తి లో ఉత్తమమైన సేవలు అందించినందుకు గాను తడపాకల్ గ్రామ వాసి అయిన జక్కుల గంగా ప్రసాద్,జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు.అక్టోబర్ 5 వ తేదీన మెమెంటో శాలువా తో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఉపాధ్యాయుడు జక్కుల గంగ ప్రసాద్ తెలిపారు.



## ఏర్గట్లలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్



ఏర్గట్ల,బతుకమ్మ; ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన బద్దం సంజీవ్ రెడ్డి,మరణించిన విషయాన్ని తెలిసి వారి కుటుంబాన్ని,బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.అలాగే ఏర్గట్ల గ్రామ వాస్తవ్యుడు ఇబ్రహీంపట్నం పెద్ద ముత్తేన్న తన యొక్క కాళ్లకు హైదరాబాదులో ఆపరేషన్ అయి ఇంటి వద్దనే ఉన్న విషయం తెలుసుకొని ఇబ్రహీంపట్నం పెద్ద ముత్తేన్న ను పరామర్శించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివన్నోళ్ళ శివకుమార్,గడ్డం జీవన్ రెడ్డి,ఏర్గట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేండ్ల రాజారెడ్డి,గుమ్మిర్యాల సంజీవ్ యాదవ్,జింక అనిల్ యాదవ్,బద్దం లింగారెడ్డి,పన్నాల నర్సరెడ్డి, కూరాకుల బోర్రన్న,దండ బోయిన సాయన్న,దండ బోయిన సాయి,ముస్కు నర్సింగ్,బద్దం మారుతి,షేక్ సలీం,రాజారాం సహదేవ్, షేక్ రషీద్, పాల్గొన్నారు.

## మోర్తాడ్ మండలం నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు ఎంపిక

### యంఈవో సమ్మిరెడ్డి

మోర్తాడ్, బతుకమ్మ సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే నిజామాబాద్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యా అవార్డు కు మోర్తాడ్ మండలం నుండి ముగ్గురు ఉపాధ్యాయులు ఎంపిక అయ్యారని మోర్తాడ్ విద్యాధికారి సమ్మిరెడ్డి తెలిపారు. జీ హెచ్ యం విభాగం లో పెద్ది సంతోష్ కుమార్ ZPHS SUNKET, School Assistant విభాగం లో G Ravi ZPHS SUNKET, SGT విభాగం లో G Vaani MPUPS GANDLAPET లు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. వీరికి 5th అక్టోబర్ రోజున ప్రభుత్వ సలహాదారు, బోదన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి చేతులమీదుగా న్యూ కలెక్టరేట్ లో అవార్డు ప్రదానం చేస్తారని మండల విద్యాధికారి తెలియజేశారు.ఉత్తమ ఉపాధ్యాయు లుగా ఎంపికైన ఉపాధ్యాయులకు మండలం తరుపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# వన్య ప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత...






### ఇందల్వాయి రేంజ్ అధికారి రవి మోహన్ బట్ వెల్లడి

ఇందల్వాయి అక్టోబర్ 4 బతుకమ్మ ఇందల్వాయి మండలంలోని వన్య ప్రాణుల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఇందల్వాయి రేంజ్ అధికారి రవి మోహన్ బట్ వెల్లడించారు, ఈ మేరకు ఆదివారం ల దినోత్సవశీ సందర్భంగా మండల కేంద్రంలో ద్విచక్ర వాహనాల ర్యాలీని ఆటవిశాఖ అధికారుల ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు, ఇందల్వాయి రేంజ్ అధికారి రవి మోహన్ బట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్విచక్ర వాహనాలు ర్యాలీ మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో కొనసాగింది, వన్య ప్రాణాల లను వేటాడడం చట్టరీత్యా నేరమని ప్రజలకు అవగాహన కల్పించారు, గ్రామాలలో వన్య ప్రాణుల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొని సంరక్షించాలని ఇందల్వాయి రేంజ్ అధికారి రవి మోహన్ బట్ పిలుపునిచ్చారు, అటవీ సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఇందల్వాయి రేంజ్ పరిధిలోని ఆటవిశాఖ అధికారులతో పాటు ప్రజలు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు, కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు రాకేష్ తో పాటు ప్రజలు పాల్గొన్నారు

# ఇందల్వాయిలో ఘనంగా ఊర పండుగ







ఇందల్వాయి అక్టోబర్ 4 బతుకమ్మ : ఇందల్వాయి మండల కేంద్రంలో ఆదివారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఊర పండుగను నిర్వహించారు, గతంలో కనివిని ఎరుగని విధంగా ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన షేక్ రియాజ్ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్గా కొనసాగుతుండగా గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఊర పండుగను ఘనంగా నిర్వహించడం గమనార్హం, గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు సర్పంచ్ లోకరి గంగమని గంగారం ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో భారీ బందోబస్తు నిర్వహించగా ఇందల్వాయి ఎస్సై సుమలత ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు, ముందుగా గ్రామంలోని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారికి నైవేద్యాల సమర్పణ, బోనాల ఊరేగింపు, మహాబలిదారం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, అలాగే మండలంలోని చంద్రాన్ పల్లి, గన్నారం, తిరుమనపల్లి తదితర గ్రామాలలో ఆదివారం ఊర పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ద పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇందల్వాయి సర్పంచ్ గంగమని గంగారాం, చంద్రన్నపల్లి సర్పంచ్ ఆరెటి రఘు, తీర్మాన్ పల్లి సర్పంచ్ చింతల కిషన్, ఉప సర్పంచ్ లు శ్రీనివాస్ గౌడ్, జరుగు రవి, ప్రవీణ్ గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ షేక్ రియాజ్, నారాయణ, సుదర్శన్, సత్యం, తదితరులు పాల్గొన్నారు

# స్టార్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...

రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండల కేంద్రంలోని రాణంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం స్టార్ ఆసుపత్రి కోటగిరి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో డా.గణేష్ రోగులకు బిపి, టిబి, షుగర్, థైరాయిడ్ తదితర చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండల్వాడి శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, తోట సంగయ్య, నెరుగంటి బాలరాజు, స్టార్ ఆసుపత్రి వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమాలకు పాల్పడ్డ హెడ్మాస్టర్‌ను సస్పెండ్ చేయాలి

### డిటిఎఫ్ డిమాండ్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : వారం రోజులపాటు పాఠశాలలో మధ్యాహ్నభోజనం నిలిపివేసిన కమలాపూర్ హెడ్మాస్టార్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ అధ్యక్షులు బాలయ్య, ప్రధాన కార్యదర్శి ఓమాజిలు జిల్లా విద్యాశాఖను డిమాండ్ చేసింది. డిచ్ పల్లి మండలం జెడ్ పిఎస్ ఎస్ కమలాపూర్ ప్రధానోపాధ్యాయుడు అధికార దుర్వినియోగానికి, అక్రమాలకు పాల్పడి పాఠశాలలో గత నెల 15వ తేదీ నుండి 22వ తేదీ వరకు వారం రోజులపాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని పెట్టించలేదని, ఈ విషయాన్ని అదే పాఠశాలకు చెందిన జి. చంద్రశేఖర్ అనే ఉపాధ్యాయుడు మధ్యాహ్న భోజన విషయంలో కలగజేసుకొని భోజనం పెట్టించకుండా పెట్టించినట్లు బిల్లులు ఎలా చేస్తారని అడిగినందుకు నన్నే ప్రశ్నిస్తావా నీ సంగతి చూస్తాను అంటూ బెదిరింపులకు పాల్పడి నాడు ప్రధానోపాధ్యాయుని అనుమతితో గత నెలలో రెండు రోజులు సెలవులో ఉంటే ఇచ్చిన అనుమతిని తాను ఇవ్వలేదని మెమో ఇస్తూ సదరు ఉపాధ్యాయున్ని వేధింపులకు గురి చేశాడన్నారు.
మండల విద్యాశాఖ అధికారిని కార్యాలయంలో సంప్రదించగా తాను కలగజేసుకునేది ఏమీ లేదని హెడ్మాస్టార్ పై డీఈఓ కు ఫిర్యాదు చేయమని చెప్పడంతో జిల్లా విద్యాశాఖ అధికారికి గత నెల 30 న చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారు. గత సంవత్సరం ఓపెన్ స్కూల్ టాస్ లో సుమారు 60 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందగా వారికి స్టడీ మెటీరియల్ సప్లై చేయకుండా పరీక్ష టైంలో సమాచారం ఇచ్చి పరీక్ష ఫీజు కట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించి 60 మంది విద్యార్థులకు చేసిన అన్యాయాన్ని కూడా విద్యాశాఖ అధికారికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## వయస్సు పెరుగుతున్నకొద్దీ మెదడును ఆరోగ్యంగా ఉంచుకోవాలి.. ఎందుకంటే..

మనిషి ఆలోచించడం, జ్ఞాపకాలను గుర్తుంచుకోవడం, ఇతరులతో మాట్లాడడం, చుట్టూ ఉన్నవారితో సంబంధాలు ఏర్పరచుకోవడం వంటి ప్రతి అంశంలో మెదడు కీలక పాత్ర పోషిస్తుంది. అయితే మెదడు ఆరోగ్యంపై అవగాహన చాలాసార్లు జ్ఞాపకశక్తి తగ్గడం లేదా ఇతర మార్పులు స్పష్టంగా కనిపించిన తర్వాతే మొదలవుతుంది. వయసు పెరుగుతున్న కొద్దీ మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మరింత ముఖ్యమవుతోంది. ముఖ్యంగా వృద్ధాప్యంలో స్వతంత్రంగా జీవించడానికి, సామాజికంగా చురుకుగా ఉండటానికి, రోజువారీ పనులను సక్రమంగా నిర్వహించడానికి మెరుగైన జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యం అవసరం. వయసుతో వచ్చే జ్ఞాపకశక్తి క్షీణత కొందరిలో డిమెన్షియాకు దారితీసే అవకాశం ఉంది. అందుకే మెదడు ఆరోగ్యంపై చిన్న వయసు నుంచే దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. మెదడులో జీవసంబంధమైన మార్పులు మొదటి జ్ఞాపకశక్తి లోపం కనిపించకముందే ప్రారంభమవుతాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలోని గుండె, జీర్ణవ్యవస్థ, కాలేయం ఆరోగ్యం కూడా మెదడు పనితీరుతో పరస్పరం అనుసంధానమై ఉంటాయి. జీవితాంతం మెదడును చురుకుగా ఉంచడం ద్వారా కాగ్నిటివ్ రిజర్వ్ ను పెంచుకోవచ్చు. ఇది వయసుతో వచ్చే మార్పులు, మెదడు కణాల పనితీరు తగ్గినప్పటికీ ఆలోచనా సామర్థ్యాన్ని కొంతకాలం మెరుగ్గా కొనసాగించడంలో సహాయపడుతుంది.

భవిష్యత్తు కోసం చేసే పెట్టుబడి..
మెదడు ఆరోగ్యాన్ని భవిష్యత్తు కోసం చేసే పెట్టుబడిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఆర్థిక భద్రత కోసం సంవత్సరాల పాటు క్రమం తప్పకుండా పొదుపు చేసినట్లే, మెదడు ఆరోగ్యానికి కూడా జీవితాంతం మంచి అలవాట్లను కొనసాగించడం అవసరం. దీనికోసం ప్రత్యేకమైన లేదా కష్టమైన పద్ధతులు పాటించాల్సిన అవసరం లేదు. రోజువారీ జీవితంలో పాటించే ఆరోగ్యకరమైన అలవాట్లే మెదడుకు బలమైన, అనుకూలమైన నాడీ సంబంధాలను అభివృద్ధి చేయడంలో సహాయపడతాయి. అదే సమయంలో మెదడు పనితీరులో మార్పులకు సంబంధించిన కొన్ని లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. తరచూ స్వల్పకాలిక విషయాలను మర్చిపోవడం, ఒకే ప్రశ్నను పదేపదే అడగడం, రోజువారీ వస్తువులను తరచూ ఎక్కడ పెట్టారో మర్చిపోవడం, పరిచయమైన పదాలను గుర్తు చేసుకోవడంలో ఇబ్బంది పడడం, సాధారణ పనులు చేయడంలో సమస్యలు ఎదురవడం లేదా బాగా తెలిసిన ప్రదేశాల్లోనే దారి తప్పడం వంటి లక్షణాలను వృద్ధాప్యంలో సహజమైన మార్పులుగా భావించకూడదు. ఇవి ప్రతిసారీ డిమెన్షియాకు సంకేతాలు కాకపోయినా, వైద్యుల ద్వారా కారణాన్ని తెలుసుకోవడం అవసరం. డిప్రెషన్ లేదా విటమిన్ బి12 లోపం వంటి కొన్ని కారణాలను గుర్తించి చికిత్స చేయడం ద్వారా సమస్యను పూర్తిగా తగ్గించే అవకాశం కూడా ఉంటుంది.

జీవనశైలి ఎంపికలు ముఖ్యం..
మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ప్రతిరోజూ చేసే జీవనశైలి ఎంపికలు కీలకంగా ఉంటాయి. క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం వల్ల మెదడుకు రక్తప్రసరణ మెరుగుపడి కొత్త నాడీ సంబంధాల అభివృద్ధికి సహాయపడుతుంది. వారంలో చాలా రోజుల పాటు రోజుకు కనీసం 30 నిమిషాల వేగవంతమైన నడక కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. నాణ్యమైన నిద్ర కూడా అంతే ముఖ్యం. లోతైన నిద్ర సమయంలో మెదడు తనలో పేరుకుపోయే కొన్ని హానికరమైన ప్రోటీన్లను తొలగించే ప్రక్రియను నిర్వహిస్తుంది. క్రమంగా ఏడు గంటల కంటే తక్కువ నిద్రపోవడం ఈ సహజ ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుంది. సామాజికంగా చురుకుగా ఉండడంకూడా మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కుటుంబ సభ్యులు, స్నేహితులతో మాట్లాడడం, ఆలోచనలు పంచుకోవడం, సమాజంతో అనుబంధంగా ఉండడం ద్వారా మెదడు వివిధ సామాజిక అంశాలను నిరంతరం విశ్లేషిస్తూ చురుకుగా ఉంటుంది. అలాగే కొత్త విషయాలు నేర్చుకోవడం కూడా మెదడును సవాలు చేస్తుంది. కొత్త భాష నేర్చుకోవడం, సంగీత వాయిద్యం సాధన చేయడం లేదా కొత్త ప్రదేశాలు, మార్గాలను అన్వేషించడం వంటి అనుభవాలు కొత్త నాడీ సంబంధాల ఏర్పాటును ప్రోత్సహిస్తాయి.

అనేక అంశాల్లో మార్పులు అవసరం..
డిమెన్షియా ప్రమాదానికి సంబంధించిన అనేక అంశాల్లో జీవితకాలంలో మార్చుకోగలిగే కారణాలు కూడా ఉన్నాయని 2024 లాన్సెట్ కమిషన్ నివేదిక సూచిస్తోంది. బాల్యంలో విద్య నుంచి అధిక రక్తపోటు, మద్యపానం, శారీరక చురుకుదనం వరకు పలు అంశాలు భవిష్యత్తులో మెదడు ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తాయి. అందువల్ల జ్ఞాపకశక్తి తగ్గడం లేదా ఆలోచనా సామర్థ్యంలో మార్పులు వచ్చిన తర్వాత మాత్రమే మెదడు ఆరోగ్యంపై దృష్టి పెట్టడం కాకుండా, చిన్న వయసు నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకోవడం అవసరం. మెదడు ఆరోగ్యాన్ని కూడా ఇతర శారీరక ఆరోగ్య అంశాల మాదిరిగానే రోజువారీ ఆరోగ్య సంరక్షణలో భాగంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. స్పష్టంగా ఆలోచించడం, స్వతంత్రంగా జీవించడం, కుటుంబం, సమాజంతో చురుకుగా అనుబంధం కొనసాగించడం వంటి సామర్థ్యాలను ఎక్కువ కాలం కాపాడుకోవాలంటే ముందుగానే మెదడు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు తెలియజేస్తున్నారు.

